# దత్తత స్వీకారము

## కథల సంపుటి



డా. పి. పద్మావతి శర్మ ఎం.ఎ.

# దత్తత స్వీకారం



నాన్న ఇల్లు అమ్మేదామనుకుంటున్నా తండ్రితో చెప్పాడు వివేక్.
ఇల్లు అమ్మటమేమిటి కొడుకువంక చూస్తూ అడిగాడు.వెంకట్రావ్.
అదే నాన్న .ఈ రెండుబెడ్ రూంములఇల్లుచాలటంలేదు.పిల్లల సపరేట్ రూం అడుగుతున్నారు.అందుకని పెద్ద ఇల్లు నాలుగు బెడ్రూముల ఇల్లుతీసుకుందామని అన్నాడు వివేక్.
నాలుగు బెడ్రూములంటే చాలా డబ్బు కావాలేమో.అయినా ఈ ఇంటిని పెంచి

రెండు గదులు వేస్తే సరిపోదు.వెంకట్రావు సలహా ఇచ్చాడు.
మీరు చెప్పింది  నిజమే కాని నాన్న.మనదగ్గర కొంత ఉంది.మా ఆఫీస్ లో లోన్ ఇస్తారు.అయినా ఇంకా కావాలి.మా ఆఫీస్ దగ్గర ఒక అపార్టమెంట్ చూచాను.పిల్లలకు కూడా కాలేజీలు దగ్గర.అందుకే ఈ ఇల్లు అమ్మాలని అనుకుంటున్నా అన్నాడు వివేక్.
నిజవేం కాని నీకం భారంఅవుతుందేమోరా.బాగాఆలోచించు అన్నాడువెంకట్రావు.
ఏంకాదు నాన్న.అన్ని నేను చూస్తాగా.నేనున్నాగా అన్నాడు వివేక్.
మర్నాడు అందరు ఇల్లు చూడటాని వెళ్ళారు.రంగులువేసి కబోర్డుతో కొనుక్కోగానే దిగటానికి రెడీగా ఉంది ఇల్లు. అందరికి బాగా నచ్చింది. పిల్లలైతే స్పెషల్ రూములు ఉంటాయని తెగ ఆనంద పడ్డారు.అప్పుడే ఎవరు ఏరూములో ఉండాలో ఇంకా ఏ సౌకర్యాలు అమర్చుకోవాలో మాట్లాడుకోసాగారు పిల్లలు. ఇప్పుడు ఉంటున్న ఇల్లు అమ్మకానికి పెట్టారు.వెంకట్రావుకు ఇల్లు అమ్మాలంటే మనసుకు కష్టంగాఉంది.ఎంతో కష్టపడి ఊరికి దూరంగా తను పనిచేసే ఫ్యాక్టరీ వద్ద రెండొందల గజాల స్థలం కొన్నాడు. ప్లాట్ లైతే వేసి అమ్మారే గాని ఒక్కళ్ళు కూడా ఇల్లు కట్టలేదు.అందరూ ఎప్పుడో పెరుగుతుందిలే అని పెట్టుబడిగా కొన్నారు.ఊళ్ళో ఇంటి అద్దెలు పెరిగి పోతున్నాయి. వెంకట్రావుకు అది చాలా భారం అయ్యేది.కాని తప్పని పరిస్థితి.
ఒకరోజు వెంకట్రావు ఇంటికొచ్చేసరికి వెంకట్రావు భార్య సుభద్రతో ఇంటి ఓనర్ గొడవపడుతున్నాడు.అన్ని పెరిగి పోతున్నాయి అద్దె కూడా పెంచమంటున్నాడు. గోడలకం సున్నాలు లేవు.నీళ్ళపైపులు పాడైపోయినీళ్ళురావడంలేదు.అద్దె ఎందుకు పెంచాలని ఆమే ,అంతే ఉంటుంది.మీకిష్టంలేకపోతే ఇల్లు ఖాళీచేయమని ఓనర్ గొడవ పడుతున్నారు.ఇంటి ఓనర్ కి భార్యకు నచ్చజెప్పి పంపించాడు వెంకట్రావు

# దేవుళ్ళు




ఎక్కడికి వెళ్ళావయ్యా అడిగింది కాంతం
ఎక్కడకి ఏంఉంది  పని ఏమైనా దొరుకుతుందేమో అని చూస్తున్నా అన్నాడు సాంబయ్య
ఏం పను లో ఏం పాడో. ఎవరు ఇస్తున్నారు పనులు నేను ఇళ్లల్లో పనేమైనా దొరుకుతుందేమో అని చూస్తున్న. ఎప్పుడు పనులు చేయక పోయినా నాలుగిళ్లలో పని చేద్దాం అనుకుంటున్నాను అంది కాంతం.

నీమొఖం లేవే ఇంట్లో పనే చేయలేవు ఇంక బయట పని ఏం చేస్తావు నవ్వుతూ అన్నాడు సాంబయ్య. ఎంత పని చెయ్యాలో తెలుసా నీకు అన్నాడు సాంబయ్య ఏం చేస్తాం ఇప్పుడే పెద్దోడు వచ్చి పోయినాడు వాడికి ఏం పనులు లేవుట అమ్మ మీకు పది రూపాయలు ఇద్దాం అన్నా నా దగ్గర లేవమ్మా నాకు ఇల్లు గడవడం కష్టంగా ఉంది. ఒక పూట తింటే రెండో పూట తినటానికి లేనట్టు ఉంది పిల్లలకు కూడా ఏదో పెడుతున్నాము అన్నాడు అని అన్నది కాంతం ఏం చేస్తాంలే ఎవరి సమస్యలు వాళ్ళవి వాళ్లు మనకు ఏం చేస్తారు కానీ అన్నాడు సాంబయ్య మర్నాడు పొద్దున్నే మళ్ళీ బయటకి బయల్దేరాడు

ఏం పనేమైనా వచ్చిందా అడిగింది కాంతం

పనిలేదు పాటలేదు దొరుకుతుందేమోనని పోతున్న అన్నాడు సాంబయ్య ఎంత మందిని అడిగిన ఎక్కడ పని లేదు ఎవరూ పని ఇవ్వటం లేదు కానీ ఆకలి వదలి పెట్టడం లేదుగా

అలా నడుస్తున్న సాంబయ్య కి పెద్ద లైన్ కనిపించింది అక్కడికి పోయినాడు అక్కడ పెద్ద పెద్ద బల్ల లేసి పెద్ద పెద్ద గిన్నెల్లో ఉన్నఅన్నంఅందరికీ పెడుతున్నారు

ఆ లైన్ లో నుల్చున్నాడు సాంబయ్య అరగంట అయింది సాంబార్ అన్నం పెరుగన్నం పెట్టారు. ఆకలి మీద మొత్తం తినేశాడు సాంబయ్య. అప్పుడు గుర్తొచ్చింది ఇంట్లో పెళ్ళానికి అన్నంలేదని. మళ్లీ లైన్ లోనే ఉన్నాడు. మళ్ళీ అరగంటకి తన వంతు వచ్చింది. వాళ్లు పెట్టిన సాంబార్ అన్నంపెరుగన్నం తీసుకొని గబగబ ఇంటికి వచ్చాడు ఏదైనా తీసుకొస్తే వండు దామని చూస్తున్నది కాంతం

చేతిలో ప్లాస్టిక్ కవర్ లో ఏదో తెస్తుంటే హమ్మయ్య బియ్యం తెచ్చాడు అనుకుంది కాంతం.కానీ అన్నం బయటపెట్టాడు సాంబయ్య ఎక్కడిదయ్యా అడిగింది కాంతం. అలా అడుగుతుందని ముందే తెలుసు. అందుకే వస్తూ ఆలోచించుకుంటూ వచ్చాడు. అదే అప్పుడే గుడి కడుతుంటే పనికి పోయినగా ఆ అయ్యగారు కనిపించారు. రోజు గుళ్ళో ప్రసాదాలు పెడుతున్నాం సాంబయ్య అన్నాడు

# దుర్మార్గం

పట్టు చీర రెపరెపల తో పూల ఘుమ ఘుమలతో వివాహ వేదిక అందంగా అలంకరించబడింది అది ఊరి జమీందారు కాకపోయినా జమిందార్ అంతటి మోతుబరి రాయుడు గారి ఇల్లు. రాయుడు గారి ఇల్లు పెద్ద మండువా లోగిలి ఆడపిల్లలు కలిగిన ఇల్లని ప్రహరీ గోడ ఏడు అడుగుల ఎత్తు పెట్టించాడు ఇంట్లో వాళ్ళు బయటగాని బయట వాళ్ళు ఇంట్లోవాళ్ళకు కాని కనిపించరు. ఆ ఇంట్లోకి ఎవరంటే వాళ్లు వెళ్ళటానికి పర్మిషన్ లేదు పాలేర్లు కూడా ఇంటి బయట దూరంగా నిలబడాల్సిందే. ఇంట్లో ఆడపిల్లల్ని పెళ్ళిళ్ళప్పుడు మాత్రమే బయట వాళ్ళు చూసే అవకాశం ఉంది ఏదైనా ఊరు వెళ్ళాలంటే గుర్రం బండికి అటు ఇటు పరదాలు కట్టి ప్రయాణం చేసేవారు అసలు ఎక్కడికి పంపించే వాళ్ళు కాదు

ఇంటి ముందు పెద్ద పందిరి వేశారు.దాంట్లోనే వివాహ వేదిక ఏర్పాటు చేశారు రాయుడు గారి ఇంట్లో పెళ్ళి. లండన్లో డాక్టర్ చదువు చదివి వచ్చిన రాఘవతో రాయుడు గారి మూడో అమ్మాయి శారద పెళ్లి.కొడుకు లండంన్ లో ఉండగానే పెద్ద హాస్పిటల్ బిల్డింగ్ కట్టిచారు రాఘవ నాన్న. పెళ్ళికొడుకు వాళ్లది హైదరాబాద్ వాళ్ళ అసలు ఊరు ఈ ప్రాంతంలోనే అయినా తాత ముత్తాతల నాడే వాళ్ళు హైదరాబాదు వలసపోయారు. పెళ్ళి కొడుకు తండ్రి అన్న ఇద్దరు హైకోర్ట్ న్యాయవాదులు.

రాయుడు గారికి ముగ్గురు ఆడపిల్లలే పెద్దమ్మాయి సుజాతకు మంచి

సంబంధం అనుకోని పెళ్లి చేస్తే పెళ్లి తర్వాత పెద్దల్లుడు కొంచెం తిక్కలోడు అని తెలిసింది. ఆ అమ్మాయిని కాపురానికి పంపించలేదు పెద్ద అల్లుడు తల్లిదండ్రులు ఉన్నంతకాలం తల్లిదండ్రులతో ఉన్నాడు ఏం జరిగిందో భార్య భర్తలు ఒకరితర్వాత నొకరు చనిపోయారు  అలా ఎందుకు చనిపోయారో ఎవరికీ అర్థం కాలేదు పెద్దల్లుడు ఆస్తి తో సహా అత్తగారింటికి వచ్చాడు ఇక్కడే చెప్పిన పని చేసూ్తా మామగారి కనుసన్నల్లో ఉండటం మొదలుపెట్టాడు.వాళ్ళకు ఒక కొడుకు. రెండో కూతురికి కూడా  పెళ్లి చేశాడు. రెండో అల్లుడు మామగారి మాటను అసలు లెక్క చేసేవాడు కాదు అంతా తన తల్లిదండ్రుల మాటే మాట. కూతురు ఆ ఇంట్లో ఒక బొమ్మ లాగా అయిపోయింది. బాగా అనుమానపు మనిషి అని కోపం వచ్చినప్పుడు కొడతాడు అని కూడా తండ్రితో చెప్పేది. పుట్టింటికి కూడా సరిగ్గా పంపించే వాళ్ళు కాదు 6 నెలలు తిరక్కముందే రెండో అల్లుడు ప్రమాదం జరిగి కాలం చేశాడు.అతను చని పోయేసరికి కూతురు గర్భిణిగా ఉంది. అల్లుడు చనిపోగానే అత్తగారి ఇంటి మీద దావా వేసి తల్లీ బిడ్డలకు  పెద్ద మొత్తంలోనే భరణం తీసుకొని తన కూతుర్ని ఇంటికి తెచ్చుకున్నాడు రాయుడు

ఇప్పుడు మూడో పిల్ల పెళ్లి ఇంట్లో అదే చివరి పెళ్లి కావడంతో చాలా గొప్పగా అంగరంగ వైభవంగా పెళ్లి జరిపిస్తున్నాడు. హైద్రాబాద్ నుండి రెండు బస్సులు పది కార్లలో పెళ్ళివారు వచ్చారు.అంత మంది వస్తారని ముందే తెలుసు కనుక పది పెద్ద పెద్ద ఇళ్ళు విడిది ఏర్పాటు చేశాడు రాయుడు. పక్క ఊళ్ళనుంచి కూడా పిలిపించి అడుగడుగునా పనివాళ్ళను ఏర్పాటు చేశారు.ఈ దశాబ్ధంలో ఇటువంటి పెళ్ళజరగలేదు జరగదు అనే విధంగా కార్యక్రమము మొదలు పెట్టారు. బోగం మేళాలవారు వచ్చారు. గాయకులు వచ్చారు.ఆ ఊరికి చుట్టు ఉన్న ఐదు ఊళ్ళవారికి పెళ్ళి పిలుపు అందింది . ఐదురోజుల పెళ్ళి కాబట్టి ఈ అయిదు రోజులు ఆ ఊళ్ళవాళ్ళ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Dattata+Swikaramu**

* * *